## ప్రమాదవశాత్తు జారిపడి యువకుడు మృతి

**కొల్చారం, ఆగస్టు6 ప్రభాతవార్త:** వీధి దీపాలు పెట్టేందుకు వెళ్లి స్తంభం ఎక్కుతుండగా నిచ్చెన జారడంతో కింద పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని శాలిపేట గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. హవేళిఘనపూర్ ఎస్ఐ మురళి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బోగడ భూపతిపూర్ గ్రామానికి చెందిన సాయినాథ్ (23) తల్లిదండ్రులు అనారోగ్యంతో మృతి చెందారు. శాలిపేటలో అమ్మమ్మ సాయమ్మ వద్ద ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం గ్రామంలో విద్యుత్ దీపాలు పెట్టేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో ఊరి చివరన ఉన్న స్తంభానికి నిచ్చేన వేసుకుని స్తంభం పైకి ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు నిచ్చన జారి కింద పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని శవానికి పంచనామా నిర్వహించి మృతదేమాన్ని శవపరీక్ష నిమిత్తం మెదక్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## విఆర్ఎల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**-యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి**

**గజ్వేల్, ఆగస్టు 6 (ప్రభాతవార్త):** రాష్ట్ర వ్యాప్తంగా గత 13 రోజులుగా విఆర్ఎలు నిరవధిక సమ్మె చేపడుతున్నా ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించకపోవడం సిగ్గుచేటని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలోని ఐఓసి ప్రాంగణంలో 13 రోజులుగా గజ్వేల్ మండలంలోని విఆర్ఎలు నిరవధిక సమ్మె చేపట్టగా శనివారం వారికి మద్దతుగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు సాక్షాత్తు అసెంబ్లీలో విఆర్ఎలకు పదోన్నతి కల్పిస్తానని చెప్పి ఎలాంటి పదోన్నతి కల్పించకపోవడంతో పాటు వేతనాలు సరిగ్గా ఇవ్వక ఇబ్బందులకు గురిచేస్తున్నారని, సీఎం కెసిఆర్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా విఆర్ఎల జెఎసి చైర్మన్ ఐరేని రవీందర్, గజ్వేల్ మండల విఆర్ఎల అధ్యక్షుడు గుర్రాల బాలయ్య, ఉపాధ్యక్షుడు మాదగారి హరిబాబు, ప్రధాన కార్యదర్శి రవితేజ, కోశాధికారి నర్సింలు, రవీందర్, ప్రశాంత్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## సిదిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ రమేష్



జిల్లా కలెక్టరేట్‌లో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**మెదక్ అర్బన్, ఆగస్టు6 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పరితపించి తన జీవితాన్ని ప్రజా శ్రేయస్సు కోసం అంకితం చేసిన మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ 88వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రమేష్ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అవమానాలు, అన్యాయాల పట్ల సామాన్య ప్రజానికానికి సైతం అవగాహన కలిగించి రాజకీయ చైతన్యాన్ని రగిలించి జన హృదయనేతగా నిలిచారని గుర్తు చేశారు. తెలుగు, ఉర్దూ, హిందీ, ఆంగ్ల భాషల్లో మంచి ప్రవీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. తెలంగాణకు, సంబంధించి ఎన్నో పుస్తకాలు రచించారని, తెలంగాణ ఉద్యమాన్ని వెనుక ఉండి నడిపించిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్, జిల్లా ఎస్సీ సంక్షేమాధికారిణి విజయలక్ష్మి, ఎస్టీ సంక్షేమాధికారి జెమ్లా నాయక్, బీసీ సంక్షేమాధికారి కేశూరాం, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సత్యనారాయణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పరిశ్రమల అధికారి కృష్ణమూర్తి, జిల్లా క్రీడల అధికారి నాగరాజు, జిల్లా సంక్షేమాధికారి బ్రహ్మాజీ, సీపీవో చిన్న కొట్టయ్య, మెదక్ మున్సిపల్ కమీషనర్ శ్రీహరి, మెప్మా అధికారిణి ఇందిరతో పాటు జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ సార్‌కు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జిల్లా ఎస్పీ రమణ కుమార్

### జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో...

జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదేశానుసారం జిల్లా అదనపు ఎస్పీ బాలస్వామి ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రధాత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన నిరంతర కృషిని, ఆయన ధృడ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్రం ఎన్నటికీ మరచిపోదన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమకారుడిగా ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ సైదులు, ఎస్బీ సీఐ నవీన్‌బాబు, డీసీఆర్బీ సీఐ రవీందర్, మెదక్ రూరల్ సీఐ విజయ్, ఐటీ కోర్ ఎస్ఐ సందీప్‌రెడ్డి, జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### తెలంగాణ రాష్ట్ర సాధనకు జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి జయశంకర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి స్వర్గీయ కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ముస్తాబాద్ చౌరస్తాలలో గల ఆయన జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనే శ్వాసగా అశయంగా భావించి తన జీవితాంతం రాష్ట్ర సాధన కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అన్నారు. రాష్ట్ర సాధన తొలి ఉద్యమం అనంతరం తెలంగాణ సాధన అనే లక్ష్యం ప్రజల్లో నీరగారి పోకుండా తాను నిరంతరం మేధావులు, ఉన్నత విద్యావంతులు, యువకులు, ప్రజలతో నిరంతరం సభలు సమావేశాలు నిర్వహిస్తూ జాగృతం చేసే తెలంగాణ మలి ఉద్యమానికి ప్రేరణగా నిలిచి ఎప్పటికీ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరవలేనిదన్నారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ మైదానంలో పర్యటించి భారత స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా14న బాణసంచా కాల్చడానికి మైదానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల రాజనర్సు, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, అర్డీఓ అనంతరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, బిసి అభివృద్ధి అధికారి సరోజ, డిపిఅర్ఓ రవికుమార్, తహశీల్దార్ విజయసాగర్, కౌన్సిలర్లు శ్రీదేవిబుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్ కార్యాలయంలో..

కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సాధన కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డిఆర్‌వో చెన్నయ్య, పంచాయతీ అధికారి దేవకీదేవి, డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టరేట్ ఏవో రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

### సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో..

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగష్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలను శనివారం సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా ఎస్పీ ఎం రమణ కుమార్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ రమణ కుమార్ మాట్లాడుతూ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆగష్టు 6, 1934 రోజు వరంగల్ జిల్లా, ఆత్మకూరు మండలం అక్కంపేటలో మహాలక్ష్మి, లక్ష్మీకాంతరావ్ దంపతులకు జన్మించారన్నారు. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ముందుండాలన్న ఆయన కోరికను సాకారం చేయడానికి మనవంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ఎస్‌బి సిఐ మహేష్ గౌడ్, ఆర్ఐలు హరిలాల్, డానియల్ డిపిఓ సూపరింటెండెంట్‌లు వెంకటేశం, అశోక్, ఎస్‌బి, ఎస్ఐ యాదవరెడ్డి, డిసిఆర్‌బి ఎస్ఐ బాలస్వామి, బక్కన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ సార్‌కు నివాళులర్పిస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా కలెక్టర్ ప్రశా ంత్‌జీవన్‌పాటిల్



సమావేశంలో మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

## హామీల అమలులో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ఇచ్చిన హామీల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. శనివారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఆయన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గడిచిన ఎనమిది సంవత్సరాలలో కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన నుండి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేయని ప్రభుత్వాలను నిలదీయడంతో ప్రజలకు ధైర్యం చెప్పడం కోసం ఈ నెల 9నుండి 18వరకు పాదయాత్ర చేయనున్నట్లు ప్రకటించారు. దేశ, రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో రానున్న రోజుల్లో అటు అటు కేంద్రంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 120 నియోజకవర్గాలలో కనీసం డిపాజిట్లు కూడా రాని బిజెపి ఉప ఎన్నికల్లో గెలిచి రాష్ట్రంలో ఎదగాలని చూడడం సిగ్గుచేటని, రాష్ట్రంలో రైతులు, చేనేత కార్మికులు ఇబ్బందులు పడడంతో పాటు హుస్నాబాద్ నియోజకవర్గంలోని గౌరవెల్లి భూ నిర్వాసితులు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ భాగ్యలక్ష్మి దేవాలయానికి పరిమితమయ్యారే తప్ప సమస్యలపై స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి బొమ్మ శ్రీరామ్‌చక్రవర్తి, డిసిసి అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి, పార్టీ పట్టణ అధ్యక్షుడు అక్కు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బంక చందుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న యువకులు అరెస్టు

**రెండు కిలోల గంజాయి, 3 సెల్‌ఫోన్లు, 4 ద్విచక్ర వాహనాలు సీజ్**

**బెజ్జంకి, అగస్టు 6, ప్రభాతవార్త:** మండలంలో గంజాయి చాప కింద నీరులా మారుమూల గ్రామానికి సైతం వ్యాప్తి చెంది యువకుల జీవితాలతో చెలగాటం ఆడుతోంది. తాజాగా మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామ శివారులో గంజాయి విక్రయిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరక ఎస్ఐ అవుల తిరుపతి సిబ్బందితో కలిసి దాడి చేయగా 4 యువకులు 2 కిలోల గంజాయిని వి క్రయిసుత పట్టుబడ్డారు. ఈ మేరకు శనివారం పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ అవుల తిరుపతి మాట్లాడారు. మండలంలోని గాగిల్లాపూర్ గ్రామ శివారులో 4 యువకులు గంజాయిని విక్రయిస్తునా న్నరని సమాచారం అందగా వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని గంజాయిని విక్రయిస్తున్న వడ్లూరు గ్రామానికి చెందిన బిగుళ్ల వంశీ, బే గంపేట గ్రామానికి చెందిన బెజ్జంకి ప్రశాంత్, గాగిల్లాపూర్‌కు చెందిన మాతంగి అజయ్, బెజ్జంకిక్రాసింగ్‌కు చెందిన కనగండ్ల కమలాకర్ అనే 4 యువకులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని తనిఖీ చేయగా 2 కిలోల గంజాయి లభించడంతో వారిని వెంటనే అరెస్టు చేసి తహశీల్దార్ సమక్షంలో విచారించినట్లు తెలిపారు. జల్సాలకు, గంజాయి సేవించడం వంటి చెడు అలవాట్లకు అలవాటుపడి జల్సాలు చేసేందుకు డబ్బులు లేకపోవడంతో ఏపిలోని అరుకు పట్టణానికి వెళ్లి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి కొంత గంజాయిని విక్రయించి మిగిలిన గంజాయిని విక్రయిస్తుండగా పట్టుబడినట్లు తెలిపారు. వారి నుంచి 3 సెల్ ఫోన్లు, 4 ద్విచక్ర వాహనాలు సీజ్ చేసి వారిపిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు.

## చెరుకు రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

**-టిపిసిసి సభ్యులు వై నరోత్తం**



విలేఖరులతో మాట్లాడుతున్న టిపిసిసి సభ్యులు నరోత్తం

**జహీరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో రైతులు సాగు చేస్తున్న ప్రధాన పంటల్లో ఒకటైన చెరుకు రైతులకు ఆదుకోవడంలో టిఆర్ ఎస్ ప్రభుత్వం విఫలం అయిందని టిపిసిసి సభ్యులు వై నరోత్తం ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నరోత్తం మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి చెరుకును పండిస్తున్న రైతులను చక్కెర కర్మాగార యాజమాన్యం దగా చేస్తున్నా అధికారులు పట్టించుకోరని ఆరోపించారు. చెరుకు క్రష్టింగ్ ప్రారంభం అయినా మద్దతు ప్రకటించకపోవడమే ఇందుకు ఉదహరించారు. కర్మాగారానికి చెరుకును తోలిన పక్షం రోజుల్లో రైతులకు బిల్లులు చెల్లించాల్సి ఉండగా ఏనాడు అలా రైతులు బిల్లులు అందుకున్న దాఖలాలు లేవన్నారు. గత రెండుమూడు సంవత్సరాలుగా కర్మాగారం సక్రమంగా పనిచేయకపోవడంతో రైతులు చెరుకు పంట సాగుపై ఆసక్తి తగ్గించారని, ఫలితంగా ఈ సారి చెరుకు సాగు అంతగా లేద న్నారు. ఇటీవల ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు కర్మాగార యాజమాన్యం, అధికారులతో సమావేశమై కర్మాగారాన్ని సకాలంలో ప్రారంభించాలని చెప్పారే తప్పితే రైతులకు అందాల్సిన బిల్లులుపై నోరు మెదపకపవడం సరైందా అని ప్రశ్నించారు. రైతులకు అందాల్సిన బిల్లులను వెంటనే చెల్లిం చాలని డిమాండ్ చేశారు. చెరుకు క్రష్టింగ్ ప్రారంభానికి ముందే రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని, పాత బకాయిలు పూర్తిగా చెల్లించాలని, మద్దతు ధర ప్రకటించాలని, రవాణా, చెరుకు కోతలను యాజమాన్యమే చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజునాయక్, నాయకులు యం మోమన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఎల డిమాండ్లను సిఎం దృష్టికి తీసుకెళ్తా : జడ్పీ చైర్‌పర్సన్

**చిన్నకోడూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త :** చిన్నకోడూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె శనివారంతో 13 రోజుకూ చేరుకుంది. ఈ సందర్భంగా విఆర్ఎలు తమ సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటీ రోజాశర్మ, చిన్నకోడూరు ఎంపిపి కూర మాణిక్యరెడ్డిలకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ విఆర్ఎల సమస్యలు సిఎం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరించేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో విఆర్ఎలు శ్రీశైలం, శ్రీనివాస్, బాలయ్య, జమున, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ విద్యార్థుల అవస్థలు

### అన్నంలో పురుగులు.. మూడురోజులుగా పస్తులు



పాఠశాల విద్యార్థినులను అడిగి తెలుసుకుంటున్న తహసీల్దార్ దశరథ్, ఎంపిడీవో రాములు

**జిన్నారం, ఆగష్టు 6, ప్రభాతవార్త:** జిన్నారం మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మూడు రోజులుగా విద్యార్థులు పస్తులు ఉం టున్నారు. శనివారం ఉదయం అల్పాహారం లేకుండా తరగతులు నిర్వహిస్తున్న సమాచారంతో మీడియా ప్రతినిధులు పాఠశాలకు వెళ్లి విద్యార్థులను ప్రశ్నించగా కన్నీరు మున్నీరైన విద్యార్థులు... అన్నంలో పురుగులు వస్తున్నాయని, నాణ్యతలేని భోజనం పెడుతున్నారంటూ విద్యార్థులు రోదిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల వంటగది చూస్తే కుళ్ళిన కూరగాయలు బియ్యంలో పురుగులు దర్శనమిచ్చాయి. చదువులమ్మ బడిలో చక్కిటి పాఠశాలు నేర్వాల్సిన విద్యార్థినీల చేత బియ్యంలో రాళ్ళు వేరిస్తూ, కూరగాయలు తరిగిస్తూన్న ఉపాధ్యాయులు వంటపని మనుషులుగా ఉపయోగిస్తూ వెట్టిచాకిరి చేహిస్తున్నారు. ప్రభుత్వాలు విద్యా వ్యవస్థకు ఎంతో కృషి చేస్తున్నామని గొప్పలు చెప్పడం మాటలకే పరిమితం... అని జిన్నారం కస్తూర్బా గాంధీ పాఠశాల పరిశీలిస్తే అర్థమవుతుంది. మానవత్వం మరిచిన అధ్యాపకులు పురుగుల అన్నం పరమన్నాం విద్యార్థుల విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కస్తూర్బా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థులు తమ సమస్యలను ఎన్నిసార్లు ఆమె దృష్టికి తీసుకువెళ్లిన విద్యార్థులను బెదిరిస్తూ పాఠశాలలోని సమస్యలను బయటికి పొక్కకుండా నియంత్రిస్తుందని విద్యార్థినీలు ఆరోపిస్తున్నారు. పాఠశాలలో నిత్యవసర సరుకులు అందుబాటులో లేవని అకౌంటెంట్ తన దృష్టికి వెళ్లిన నిర్లక్ష్యంగా వహిస్తుందని ఉపాధ్యాయులు అంటున్నారు. పిల్లలకు ఆరోగ్య సమస్యలు ఉన్న తమ కుటుంబ సభ్యులుగా సమాచారం ఇవ్వదని ప్రధానోపాధ్యాయులు కవితపై విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకొని స్థానిక జెడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ ఎంపీపీ రవీందర్ గౌడ్, ఎంపీటీసీ వెంకటేశం గౌడ్, బిఎస్పీ అసెంబ్లీ ఇన్‌చార్జి ఓం ప్రకాష్ పాఠశాలను పరిశీలించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ప్రతినిత్యం పురుగల అన్నం అపరిశుభ్రత వాతావరణం తమ చేత పనులు చేస్తున్నారని విద్యార్థులు తెలపడంతో



పురుగుల అన్నం తినలేక రోదిస్తున్న విద్యార్థినులు

ఉపాధ్యాయుల తీరుపై మండిపడ్డ ప్రజాప్రతినిధులు జిల్లా విద్యాధికారికి చరవాణి ద్వారా సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి డీఈవో నాంపల్లి రాజేష్, ఉన్నతాధికారులు, స్థానిక తహసిల్దార్, ఎంపీడీవో పరిస్థితిని సమీక్షించాని ఆదేశించడంతో తాహసిల్దార్ దశరథ్, ఎంపీడీవో రాములు పాఠశాలలకు వెళ్లి విద్యార్థినీలతో మాట్లాడి అక్కడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో సరైన వసతులు లేకుండా తాము ఎదుర్కొంటున్న సమస్యలను విద్యార్థులు రోధిస్తూ అధికారులకు తెలిపారు. స్పందించిన అధికారులు ప్రజాప్రతినిధులు విద్యార్థులకు అల్పాహారం చేయకుండా ఉండటంతో గురుకుల పాఠశాల నుంచి భోజనాన్ని ఏర్పాటు చేశారు. త్వరలోనే ఉన్నతాధికారులకు పరిస్థితిలో నివేదించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు సరైన వసతులు కల్పించాలని నాణ్యతతో కూడిన కూరగాయాలు భోజనం ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీపీ రవీందర్ గౌడ్, బిఎస్పీ నాయకులు ఓం ప్రకాష్ డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ పాఠశాలలను గాలికి వదిలేసి ప్రైవేటు పాఠశాలలపై మక్కువ చూపడంతోనే ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా మండల జిల్లా విద్యాశాఖ అధికారులు తరచూ పాఠశాలలను, హాస్టల్లో తనిఖీలు చేస్తూ విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ సంజీవ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



భోజనంలో పురుగులు ఉన్న దృశ్యం

## దేశభక్తిని పెంపొందించేలా వజ్రోత్సవ వేడుకలను నిర్వహించాలి

**జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్మన్

**చిన్నకోడూరు, అగస్టు 6, ప్రభాతవార్త:** సా ్వతంత్ర్య స్ఫూర్తిని, దేశభక్తిని పెంపొందించేలా వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. శనివారం ఎంపిడిఓ కార్యాలయంలో ఈనెల 8 నుంచి 20 వరకు భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించడానికి ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అధ్యక్షతన అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ స్వాతంత్ర్య వజ్రోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆమె సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగుర వేయాలన్నారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేయాలన్నారు.

### తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి ముర్రుపాలు పట్టించాలని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. బిడ్డకు తల్లిపాలు ఎంతో ముఖ్యమని అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ అసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సాధారణ ప్రసవాలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందన్నారు. చిన్నారులకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలకు శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ప్రైవేటు అసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ అసుపత్రుల్లో మంచి వైద్యం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్స్ ప్రజాప్రతినిధులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు కామని శ్రీనివాస్, పన్యాల లింగారెడ్డి, ఉమేష్‌చంద్ర, కాల్వ ఎల్లయ్య, ములకల కనకరాజు, మొసర్ల జయవర్ధన్‌రెడ్డి, షాపొద్దీన్, తాళ్లపల్లి ఎల్లయ్య, సింగిరెడ్డి విజయలక్ష్మీ, బండిపల్లి రాజబాయ్, శ్రీనివాస్‌రావు, ఐసిడిఎస్ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ సదానందంగౌడ్

## రైతులకు అందుబాటులో ఉండి సేవలందిస్తా

**అల్లీపూర్ పిఎసిఎస్ చైర్మన్ : సదానందంగౌడ్**

**చిన్నకోడూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త :** అల్లీపూర్ సొసైటీ అభివృద్ధికి మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేక చొరవతో రైతులకు అన్ని విధాలుగా ఎరువులు, రుణాలు ఇవ్వడం జరుగుతుందని చైర్మన్ బొడిగే సదానందంగౌడ్ తెలిపారు. శనివారం అయన డైరెక్టర్లతో కలిసి సొసైటీలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జీరో స్థాయిలో ఉన్న అల్లీపూర్ సొసైటీని మంత్రి హరీష్‌రావు ప్రత్యేక దృష్టిసారించి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడగానే డిసిసిబికి అనుసంధానం చేసి సొసైటీ అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. నూతన పాలకవర్గం ఏర్పడ్డ రెండున్నర యేండ్ల కాలంలో వరి ధాన్యం కొనుగోలు చేసి ఎరువులు రైతులకు అందించి అల్లీపూర్ సొసైటీ లాభాల బాటలో నడుస్తు రూ.19 లక్షల నిల్వ ఉంచడం జరిగిందన్నారు. రైతులకు ఎరువులు ఎప్పటికప్పుడు సీజన్ వారిగా అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. కొంత మంది వ్యక్తులు నిరాధారమైన అరోపణలు చేస్తూ అవినీతి జరిగిందని చెప్పడంలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. కంప్యూటర్ అపరేటర్ సిస్టం వర్కులో పొరపాటు చేయడం వలన అపరేటర్‌ను తొలిగించమన్నారు. సొసైటీ అధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ప్రతిపాదనాలు పంపగా మంజూరు వచ్చిందన్నారు. త్వరలోనే పెట్రోల్ బంక్‌ను నిర్మాణం చేస్తామన్నారు. దీంతో సొసైటీ మరింత అభివృద్ధిలోకి వస్తుందన్నారు. మంత్రి హరీష్‌రావు కృషితో ఇప్పటీ వరకు సొసైటీలో రూ. 26 లక్షలు లాభాలు పొందమన్నారు. సొసైటీలో అవినీతి అక్రమాలు జరిగితే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. పాలకవర్గం రైతుల పక్షపాతిగా నిలుస్తూ పని చేస్తుందన్నారు. సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ నముండ్ల రామచంద్రం, సొసైటీ వైస్ చైర్మన్ అనుపాటి వెంకటరెడ్డి, డైరెక్టర్లు భరత్, హరిబాబు, కొట్టాల వెంకట్‌రెడ్డి, భీమయ్య, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ సస్పెండ్

**టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి**

**మెదక్ అర్బన్, ఆగస్టు6 ప్రభాతవార్త:** నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీ యాదవ్ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడినందుకు పార్టీ అధిష్టానం నిర్ణయం మరకు ఆయనను టీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి వెల్లడించారు. శనివారం మెదక్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మురళీ యాదవ్ తన మనస్సులో వేరే ఆలోచనతోనే పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడారని అన్నారు. టీఆర్ఎస్ పార్టీ మురళీ యాదవ్‌కు సముచిత స్థానం కల్పించిందని, తన భార్యకు ఉమ్మడి మెదక్ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ పదవి, అయనకు పార్టీ జిల్లా అధ్యక్ష పదవి, ఇప్పుడు ఆయనకు మున్సిపల్ చైర్మన్ పదవులను కట్టబెట్టిందన్నారు. ఎవరినీ సంప్రదించకుండా మాట్లాడటం సరికాదన్నారు. ఈ సమావేశంలో మెదక్ పట్టణ పార్టీ అధ్యక్షులు ఎం. గంగాధర్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎం. లావణ్యరెడ్డి, మెదక్ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మెదక్, కల్వకుంట పీఏసీఎస్ చైర్మన్‌లు సీహెచ్. హన్మంత్‌రెడ్డి, అందె కొండల్‌రెడ్డి, నాయకులు రాగి అశోక్, లింగారెడ్డి పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో అందరినీ భాగస్వామ్యం చేయాలి

**-ఎంపీపీ జంగం శ్రీనివాస్**



అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జంగం శ్రీనివాస్

**పెద్దశంకరంపేట, ఆగస్టు6 ప్రభాతవార్త:** స్వాతంత్ర్య వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలని, దేశభక్తిని పెంపొందించేలా ఈ నెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహించి ప్రజలందరినీ భాగస్వామ్యం చేయాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో వజ్రోత్సవ వేడుకల నిర్వహణపై ప్రజాప్రతినిధులు, అధికారులు, పంచాయితీ కార్యదర్శులకు నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని మేల్కొలిపేలా కన్నుల పండుగగా ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇంటిపైనా జాతీయ జెండాను ఎగురవేయాలని, ఇందుకోసం ఇంటింటికీ జాతీయ జెండాలను ఉచితంగా ప్రభుత్వం అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాలను మూడు రంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించాలన్నారు. నిర్ణయించిన తేదీలలో ప్రభుత్వం సూచించిన వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి వేడుకల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రియాజుద్దీన్, జెడ్పీటీసీ విజయరామరాజు, తహశీల్దార్ చరణ్‌సింగ్, రైతుబంధు అధ్యక్షులు సురేష్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ విగ్రం వేణుగోపాల్‌గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-కౌన్సిలర్ చోళ మేఘమాల రామ్‌చరణ్ యాదవ్**

**మెదక్ అర్బన్, ఆగస్టు6 ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కౌన్సిలర్ చోళ మేఘమాల రామ్‌చరణ్ యాదవ్ అన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని 24వ వార్డులో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మేఘమాల మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దోమలు, ఈగలు వ్యాప్తి వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ముందు జాగ్రత్తగా వార్డులో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వార్డు వాసులు అందరూ వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులను తీసుకున్నట్లు తెలిపారు.

**లవ్ యువర్ లింబ్ ప్రచారాన్ని ప్రారంభించిన పీపీడీ**

పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ పరధీయ ధమనుల వ్యాధిపై అవగాహన కల్పించేందుకు లవ్‌యువర్ లింగ్ అనే ప్రచారాన్ని ప్రారంభించింది. హైదరాబాద్‌లోని కేర్ హాస్పి టల్‌లో సీనియర్ కన్సల్టెంట్ అండ్ చీఫ్ వాస్కులర్ అండ్ ఎండోవాస్కులర్ సర్జరీ అయినడా పీపీ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధు మేహ రోగుల సమూహంలో పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ చాలా సాధారణ మన్నారు. పరధీయ నరాల వ్యాధి పాదంలో తగ్గిన స్పర్శ కారణంగా రోగులు గాయపడ తారన్నారు. పాదాలను మంచిగా సంరక్షిం చడంతో మొదటి దశలోనే ఈ వ్యాధిని మందులు, ప్రమాదకర మార్పు నుంచి దూరంగా ఉంచవచ్చన్నారు. ఓపెన్ సర్జికల్ బైపాస్ లేదా బెలూన్ యాంజియో ప్లాస్టీ, స్టెంటింగ్ అథెరెక్టమీ వంటి ఎండోవాస్కులర్ పద్ధతుల ద్వారా దీనిని సాధించవచ్చున్నారు.

# ఘనంగా జయశంకర్ జయంతి



జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



జయశంకర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ చైర్మెన్ జితేందర్‌గౌడ్



జయశంకర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**హవేళిఘనపూర్, ఆగస్టు6 ప్రభాతవార్త:** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శేరి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శేరి నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ సేవలు మరువలేనివని, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన నిరంతర కృషిని, ఆయన ధృడ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్రం ఎన్నటికీ మరచిపోదన్నారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాలను ప్రభుత్వం సూచించిన విధంగా ప్రతి గ్రామంలో జరుపుకోవాలని సర్పంచులు, ఎంపీటీసీలకు, పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. నిర్ణయించిన తేదీలలో ప్రభుత్వం సూచించిన వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి వేడుకల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రవీణ్ కుమార్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, ఎంపీటీసీ మంగ్యా నాయక్, సర్పంచులు శ్రీనివాస్, కిషన్ నాయక్, టీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బోయిని రాజు, చిట్యాల శ్రీనివాస్, రమేష్, శ్రీకాంత్, ప్రవీణ్, మండల కో-ఆప్షన్ సభ్యులు ఖాలేద్ తదితరులు పాల్గొన్నారు.

**రామాయంపేట మున్సిపాలిటీలో..**

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు మరువలేనివని రామాయంపేట మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ అన్నారు. శనివారం నాడు ప్రొః జయశంకర్ జయంతి సందర్భంగా రామాయంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకోసం జయశంకర్ సార్ ఎంతో కృషి చేశారని కొని యాడారు. మలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన గొప్ప నాయకుడని ఆయన గుర్తు చేశారు. ఆయన కలలు కన్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడం కోసం అందరం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు బొర్ర అనిల్‌కుమార్, దేమె యాదగిరి, చిలుక గంగాధర్, నాయకులు చింతల యాదగిరి, దేవుని రాజు, మున్సిపల్ ఏఈ యుగంధర్ సిబ్బంది కాలేరు ప్రసాద్, నవాత్ ప్రసాద్, శ్రీనివాస్, పోచమ్మల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



అమరవీరుల స్థూపం వద్ద జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పిస్తున్న దృశ్యం

**టేక్మాల్‌లో..**

**టేక్మాల్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన టేక్మాల్‌లో తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొపెసర్ జయశంకర్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చౌరస్తాలో ఉన్న జయశంకర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో మూడు తరాల ఉద్యమంలో తనవంతుగా నాయకత్వం వహించినేత తెలంగాణ పితామహుడు ప్రొపెసర్ జయశంకర్ అని అభివర్ణించారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఇందులో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, మాజీ ఎంపిటీసి సిద్దయ్య, ఎంపిటీసీ సురేందర్‌రెడ్డి, మండల నాయకులు శ్రీనివాస్, గోవింధచారి, వెంకటేష్, బాలు, రమేష్, కార్తీక్, చారి తదితరులున్నారు.

**చిన్నశంకరంపేటలో...**

**చిన్నశంకరంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ పోరాటం స్పూర్తిదాయకం అని చిన్నశంకరంపేట మండల టీఆర్ఎస్ నాయకులు అన్నారు. శనివారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. వారు మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ స్ఫూర్తి ప్రజలకు ఎంతగానో ప్రభావితం చేసిందని, తెలంగాణ స్వరాష్ట్రంగా ఆవిర్భవించాలని ఆయన నిరంతరం పరితపించారని, మలి తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేమిన వారు కొని యాడారు. ఈ కార్యక్రమంలో వడ్ల శ్రీనివాస్, లాలు నాయక్, తోట రమేష్, మోహన్ నాయక్, సిద్దిరాములు, అత్తెల్లి నాగరాజు, ఇమ్మడి నాగరాజు, షేరి నారాయణ, శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

**చెన్నాయిపల్లిలో..**

మండల పరిధి చెన్నాయిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి మాట్లాడుతూ జయశంకర్ ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన మహనియుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కో-ఆప్షన్ మెంబర్ అత్తిలి నాగరాజు, శివరాములు, రాజలింగం, యాదగిరి, మల్లేషం, శ్రీదర్, పంచాయతీ కార్యదర్శి కల్పన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**తహసీల్దార్ కార్యాలయంలో..**

**చిన్నశంకరంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలను మరువలేమని తహసీల్దార్ రాజేశ్వర్‌రావు అన్నారు. శనివారం ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. జయశంకర్ నేటి యువతకు ఆదర్శం అని, భవిష్యత్ తరాలకు ఆయన మార్గదర్శకులుగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీహరి, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న సునితా లక్ష్మారెడ్డి

## పేదలకు వరం సీఎం సహాయ నిధి

**రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి**

**కొల్చారం, ఆగస్టు6 ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోపగపడుతుందని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన తోచ నవనీత నవీన్‌కు మంజూరైన 18 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి నర్సాపూర్‌లోని ఆమె స్వగృహంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అరికెల వసంతరాణి ప్రవీణ్ కుమార్, టీఆర్ఎస్ నాయకుల్లు నర్సింలు ఉన్నారు.

## గర్భిణులకు సామూహిక సీమంతాలు



సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

**కొల్చారం, ఆగస్టు6 ప్రభాతవార్త:** పిల్లలకు తల్లి పాలు శ్రీరామ రక్ష అని కొల్చారం జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ కుమార్, సర్పంచి ఉమా శ్రీకాంత్‌లు అన్నారు. శనివారం మండల పరిధిలోని వరిగుతం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అలాగే చిన్నారులకు అన్నప్రాసన చేశారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు తల్లి పాల ప్రాముఖ్యత, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ కుమార్, సర్పంచి ఉమా శ్రీకాంత్‌లు మాట్లాడుతూ తల్లీ బిడ్డలను నిర్లక్ష్యం చేయకుండా తల్లి పాలు ఇవ్వాలని వారు అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్‌శర్మ, అంగన్వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

## టిఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేయడం సరికాదు

**-టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్**

**కొల్చారం, ఆగస్టు6 ప్రభాతవార్త:** భార్య, భర్తలు జిల్లాలో ఉన్నత స్థాయి పదవులు అనుభవించి ఇప్పుడు టీఆర్ఎస్ పార్టీపై దుమ్మెత్తి పోయడం ఏంటని, మురళీ యాదవ్ తీరు చూస్తే ఏరు దాటే వరకు ఓడ మల్లయ్య.. ఏరు దాటాక బోడ మల్లయ్య అన్నట్లు ఉందని టీఆర్ఎస్ పార్టీ కొల్చారం మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్ అన్నారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడారు. తన భార్య రాజమణికి ఉమ్మడి మెదక్ జిల్లా జెడ్పీ చైర్ పర్సన్, మురళీ యాదవ్‌కు ఉమ్మడి మెదక్ జిల్లా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవితో పాటు నర్సాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పదవులను టీఆర్ఎస్ పార్టీ కట్టబెట్టిందన్నారు. తన స్వంత ప్రయోజనాల కోసం పార్టీ మారాలనే ఉద్దేశంతో కన్న తల్లి లాంటి టీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేయడం ఆయన అవివేకానికే వదలేస్తున్నామని అన్నారు. భార్య, భర్తలు జిల్లాలో ఉన్నత స్థాయి పదవులు అనుభవించినప్పుడు బీసీలు గుర్తుకు రాలేదా అని గౌరీశంకర్ ప్రశ్నించారు. బీసీ నినాదంతో టీఆర్ఎస్ పార్టీని అప్రతిష్ట పాలు చేయడం ఎంత వరకు సబబు అని అన్నారు.

## స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**నర్సాపూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే స్వాతంత్ర్య వజ్రోత్సవాలను ఘనంగా జరుపుకోవాలని నర్సాపూర్ మున్సిఫల్ కమీషనర్ చాముండేశ్వరి అన్నారు. శనివారం నాడు నర్సాపూర్ మున్సిఫల్ కార్యాలయంలో కమీషనర్ చాముండేశ్వరి అధ్యక్షతనలో75 వస్వాతంత్ర్య వజ్రోత్సవాలపై సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 8 నుండి 22 వ తేదీ వరకు ఈవజ్రోత్సవాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 9 న ఇంటింటికి జాతీయ పతాకాల పంపిణీ ఉంటుందని తెలిపారు. అదేవిదంగా 14 రోజుల పాటు ఈ వజ్రోత్సవాల కార్యక్రమాలను నిర్వమించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి మున్సిఫల్ కౌన్సిలర్‌లు హాజరవుతారని ఈ మేరకు అందరు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని మున్సిపల్ కమీషనర్ చాముండేశ్వరి కోరారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ కౌన్సిలర్‌లతో పాటు మున్సిఫల్ మేనేజర్ మధుసూదన్, సిబ్బంది మధు, సల్ల మురళీ తదితరులు పాల్గొన్నారు.



తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న నీలకంఠం

## తల్లిదండ్రులు పిల్లలను ఇంటి వద్ద చదివించాలి

**-మండల విద్యాధికారి నీలకంఠం**

**కొల్చారం, ఆగస్టు6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలకంఠం మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, పిల్లలను ఇంటి వద్ద చదివించాలని, ఫోన్‌లకు, టీవీలకు దూరంగా ఉంచాలని, పొలం పనులకు విద్యార్థులను వాడుకోవద్దని, ఒకవేళ అత్యవసరమైతే టీచర్స్ దగ్గర వద్ద అనుమతి తీసుకోవాలని తెలియజేశారు. మన ఊరు మన బడి కింద కాంపౌండ్ వాల్‌కు 25 లక్షలు, బాత్‌రూంలలకు 5 లక్షల బడ్జెట్ మంజూరైందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచి గడ్డమీది నాగరాణి నర్సింలు, ఎంపీటీసీ సాయిని భాగ్యలక్ష్మీ, సిద్ధిరాములు, విద్యా కమిటీ చైర్మన్ సాయిని యాదగిరి, వైస్ చైర్మన్ కిషన్, ఉపాధ్యాయులు, కోఆప్షన్ సభ్యులు పట్లోరి రాంకిషన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిఎం ఆర్ఎఫ్ ఫండ్ పేదలకు కొండంత అండ : సునీతాలక్ష్మారెడి

**నర్సాపూర్, ఆగస్టు 6.ప్రభాతవార్త :** సిఎం ఆర్ఎఫ్ ఫండ్ నిరుపేదలకు కొండంత అండగా ఉంటుదని రాష్ట్ర మహిళ కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం నాడు నర్సాపూర్‌లోని ఆమె స్వగృహంలో నర్సాపూర్ నియోజక వర్గ పరిధిలోని వివిద మండలాల గ్రామాలకు చెందిన బాధితులకు సిఎం ఆర్ఎఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా అట్టి చెక్కులను రాష్ట్ర మహిళ కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. నర్సాపూర్ మున్సిఫల్ వైస్ చైర్మన్ నయిమొద్దీన్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, మాజీ ఎంపిపి లలితనర్సింగ్‌నాయక్, టిఆర్ఎస్ నాయకులు సత్యంగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ బోయిని కృష్ణ, తుజాల్‌పూర్ మాజీ సర్పంచ్ అంజనేయులు, బ్రాహ్మణపల్లి వంజరి శ్రీనివాస్, నర్సింగ్‌నాయక్, వివిద గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యానికి తల్లిపాలు తప్పనిసరి

**చిన్నశంకరంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం చందాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మా పిల్లల ఆరోగ్యానికి తల్లిపాలు తప్పనిసరిగా అందించాలని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శోభారాణి అన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు అత్యంత ఉపయోగకరంగా నిలుస్తాయని అన్నారు. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రు పాలు పట్టించాలని అన్నారు. తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ స్వప్న, ఏఎన్ఎం యాదమ్మ, ఆశా వర్కర్ యేసుమని, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు. ఫొటో రైటప్:4.నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో తల్లులకు తల్లిపాల పై అవగాహన కల్పిస్తున్న డాక్టర్లు తదితరులు

## తల్లి పాల ప్రాముఖ్యతపై తల్లులకు అవగాహన

**నర్సాపూర్, ఆగస్టు 6 .ప్రభాతవార్త:** తల్లి పాల వారోత్సవాల ను పురస్కరించుకొని శనివారం నాడు నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ మీర్జాబేగ్ నేతృత్వంలో లయన్స్ క్లబ్ అఫ్ అధ్వర్యంలో తల్లిపాల పైలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ లయనన పి.రజినీ ఆసుపత్రిలో ప్రసవించిన తల్లులకు తల్లి పాలను ఏవిదంగా పుట్టిన బిడ్డకు ఇవ్వాలి అన్న తదితర విషయాలను వారికి వివరించి చెప్పడం జరిగింది. ఈమేరకు పిల్లల తల్లులకు తల్లి పాల పై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలోనర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ మీర్జాబేగ్ , లయన్స్ క్లబ్ అఫ్ నర్సాపూర్ స్నేహబందు అధ్యక్షులు బుచ్చేష్‌యాదవ్, క్లబ్ కోశాధికారి జైపాల్, జిఎల్‌టి కోఆర్డి నేటర్ హరీష్, లియో ప్రసిడెంట్ వినయ్‌కుమార్, లియో సెక్రటరి సుశాంత్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ అశోక్‌గౌడ్‌ను అభినందించిన ఎమ్మెల్యే

**నర్సాపూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు నర్సాపూర్ మున్సిపల్ ఒకటవ వార్డు కౌన్సిలర్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ జన్మదిన వేడుకలు నర్సాపూర్ పట్టణంలో జరిగాయి. ఈవేడుకకు ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి హాజరై అశోక్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, నర్సాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గప్పగారి అనసూయ. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్. టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమ్మెకు నాయకుల మద్దతు

**కొల్చారం, ఆగస్టు6 ప్రభాతవార్త:** అర్ధాకలితో, చాలీచాలని వేతనాలతో కడుపు మండి కుటుంబ పోషణ భారమై గత 13 రోజుల నుండి పొట్ట చేత పట్టుకుని సమ్మె చేస్తున్న వీఆర్ఏల పట్ల ప్రభుత్వానికి కనికరం రావడం లేదని టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సుల్తాన్‌గారి కృష్ణ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు బంగారికల్ల దుర్గయ్యలు అన్నారు. శనివారం మండల కేంద్రమైన కొల్చారంలోని బస్టాండ్ ఆవరణలో వీఆర్ఏల దీక్ష 13వ రోజుకు చేరుకుంది. దీక్షలు చేస్తున్న వీఆర్ఏలకు వీఆర్ఏలకు టీఎమ్మార్పీఎస్ నేతలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సుల్తాన్‌గారి కృష్ణ మాదిగ, బంగారిగల్ల దుర్గయ్యలు మాట్లాడుతూ ఒక్క వీఆర్ఏ ఉద్యోగంపై ఎన్నో కుటుంబాలు జీవనం గడుపుతున్నాయని అన్నారు. చాలీచాలని వేతనంతో కుటుంబ పోషణ భారమై గత 13 రోజుల నుండి పొట్ట చేత పట్టుకుని సమ్మె చేస్తే ప్రభుత్వం తీరు దున్నపోతుపై వర్షం వద్ద చందంగా ఉందని అన్నారు. వీఆర్ఏల సంఘం అధ్యక్షులు అబ్బాస్, నస్రీన్, విజయ్, రాజు గంగాధర్, శివయ్య, గణేష్, జ్ఞానచందం, అంజయ్య, లక్ష్మయ్య, దాదాసాబ్, కిష్టయ్య, భూమమ్మ, రామయ్య, శివయ్య, అంజయ్య, సత్తయ్య, మల్లయ్య, నర్సయ్య తదితరులు ఉన్నారు.

**కొనసాగుతున్న విఆర్ఎల నిరవధిక సమ్మె**

**టేక్మాల్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడి విఆర్ఎల న్యాయ పరమైన డిమాండ్లను తక్షణమే తీర్చాలని జెఎసి జిల్లా చైర్మెన్ రాధాక్రిష్ణగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం టేక్మాల్‌లో సమస్యల పరిష్కారం కొరుతూ మండల విఆర్ఎలు చేపట్టిన నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేస్కేల్ ప్రమోషన్ వారసులకు ఉద్యోగాలే ఇచ్చే వరకు ఉద్యమాన్ని విరమించేది లేదన్నారు. విఆర్ఎలు బాగు పడేవిధంగా జీతాలు పెంచుతాము అన్న హామీలన్ని అమలు చేయాలన్నారు. హామీలు ఇచ్చి ఏళ్లు గడుస్తున్న వాటిని అమలు పర్చక పోవడంపై మండి పడ్డారు. ఇందులో లింగం, భూమయ్య, బాలరాజ్, సునీత, జనర్దన్‌రెడ్డి, వీరేశం, సాయిలు, బాల్‌రాజ్‌లతో పాటు తదితరులున్నారు.

**వీఆర్ఏల హామీలపై స్పందించరా?**

**చిన్నశంకరంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:** వీఆర్ఏల సమస్యలపై ప్రభుత్వం స్పందించడం లేదని వీఆర్ఏల మండల అధ్యక్షుడు గడ్డం మైపాల్ అన్నారు. శనివారం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏలు చేస్తున్న నిరవదిక సమ్మె శనివారానికి 13వ రోజుకు చేరింది. అధ్యక్షుడు గడ్డం మైపాల్ మాట్లాడుతూ వీఆర్ఏల వేతనం పెంచాలని, 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏలకు వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. పోచయ్య, బాబు, శంకర్, రాజు, శ్రీను, నర్సింలు, కృష్ణ, అనిల్, యాదగిరి, లక్ష్మణ్, ఆనంద్, నారాయణ, సత్తయ్య, నర్సింలు, వేణు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మాడల్ స్కూల్‌లో గెస్ట్ టీచర్ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

**ప్రిన్సిపాల్ విజయలక్ష్మి**

**నర్సాపూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** మండల పరిధిలోని జక్కపల్లిలో గల తెలంగాణా మాడల్ స్కూల్‌లో గెస్ట్ టీచర్ నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ స్కూల్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఈ మాడల్ స్కూల్‌లో గెస్ట్ టీచర్ పోస్టు ఒకటి కాళీ ఉన్నందున ఈపోస్టుకు దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. ఈ పోస్టుకు ఎంఎస్‌సి జువాలాజీ తో పాటు బిఇడి అర్హత ఉండాలన్నారు. ఈమేరకు ఒక నెలకు (వంద గంటలకు) 18 వేల 2 వందల వేతనం ఉంటుందని తెలిపారు. ఈ పోస్టుకు ఎంపికైన వారు ఇంటర్‌లోజువాలాజీ సబ్జెక్ట్ మరియు 9, 10 తరగతి విద్యార్థులకు బయోలాజీ సబ్జెక్ట్ లు భోదించవల్సి ఉంటుందని ఆమె తెలిపారు. ఈమేరకు ఎవ్వరైన ఆసక్తి గల అభ్యర్థులుంటే దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 11 న తేదీనా ఇదే స్కూల్ లోఇంటర్వ్యూ ఉంటుందని తెలిపారు. ప్రిన్సిపాల్ ఫోన్ నెంబర్ 9490944442 కు ఫోన్ చేసి సంప్రదించాలని ప్రిన్సి పాల్ విజయలక్ష్మి తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**హుస్నాబాద్, ఆగస్టు05, ప్రభాతవార్త** హుస్నాబాద్ పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు దేవులపల్లి సతీష్‌చందర్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి శనివారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మృతికి గల కారణాలు తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ రాజయ్య, రాజుతో పాటు మంజులక్క యువసేన సభ్యులు ఏగూరి రవిందర్‌రెడ్డి, పవన్, శేఖర్, సాగర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



రామలింగారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

## రామలింగారెడ్డికి ఘన నివాళి

**రాయపోల్,ఆగస్టు 06 ప్రభాతవార్త:** దివంగత మాజీ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి రెండవ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం రాయపోల్ మండల కేంద్రం లో టీఆర్ఎస్ మండల నాయకులు రామలింగారెడ్డి చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రామలింగారెడ్డి మరణం దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు తీరని లోటని, పేద ప్రజల కష్ట సుఖల్లో పలు పంచుకున్న వ్యక్తి రామలింగారెడ్డి అని ఆయన సేవలను వారు కొనియాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వరశర్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా, మండల కోఆప్షన్ సభ్యులు పర్వేజ్, రైతుబంధు మండల అధ్యక్షులు మున్నా, టీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, కల్లూరి శ్రీనివాస్, మంజూర్, జీవన్‌రెడ్డి, యూసుఫ్, బార్గవ్,రఫీ, మురళి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌ను సందర్శించిన ఏఎంసి చైర్మన్



ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వద్ద బూర్గంపాడు ఏఎంసి పాలకవర్గం

**గజ్వేల్, ఆగస్టు 6 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను శనివారం ఖమ్మం జిల్లాకు చెందిన బూర్గంపాడు మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యాలమ్మ, మార్కెట్ కమిటీ పాలకవర్గం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి చెందిందని, సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అన్ని రకాల వసతులతో సువిశాలమైన వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను నిర్మించడం అభినందనీయమన్నారు. స్టడీ టూర్‌లో భాగంగా గజ్వేల్‌లో నిర్మించిన వ్యవసాయ మరియు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ తిరిగి చూడడం జరిగిందన్నారు. బూర్గంపాడులో కూడా ఇలాంటి అన్ని వసతులతో మార్కెట్‌ను నిర్మించాలనే ఆలోచనతో ఉన్నామని, ఇక్కడ మార్కెట్ నిర్వహణ చాలా బాగుందన్నారు. మార్కెట్ చూడడానికి వచ్చిన పాలకవర్గానికి గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ఎంపిటిసిల వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్‌తో కలిసి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారివెంట మార్కెట్ కమిటీ కార్యదర్శి జాన్‌వెస్లీ, వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, హజ్ కమిటీ రాష్ట్ర సభ్యుడు జాఫర్‌ఖాన్, బూర్గంపాడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భానువత్ శ్రీనివాస్, సాంబశివరావు, మతీన్, ప్రవీణ్, తెరాస నాయకులు నర్సింగరావు, పాల రమేష్‌గౌడ్, మార్కెట్ సిబ్బంది నాగరాజు, ఆంజనేయులు, సురేష్ తదితరులు ఉన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం పాఠశాలకు కుర్చీల వితరణ

**హుస్నాబాద్,ఆగస్టు06,ప్రభాతవార్త**

హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని బాలుర పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి వెల్దండి సత్యనారాయణ తండ్రి చంద్రమౌళి జ్ఞాపకార్థం తాను చదువుకున్న పాఠశాలలో కుర్చీల కొరత ఉందని విషయం తెలుసుకుని శనివారం రోజున హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న చేతుల మీదుగా పాఠశాలకు 100 కుర్చీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్,మాజీ ఎంపిపి ఆకుల వెంకట్‌తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు మనీలతో పాటు పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## భోజన శాల నిర్మాణానికి భూమి పూజ



భోజనశాల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే రఘునంధన్

**దుబ్బాక, అగస్ట్ 6, ప్రభాత వార్త:** దుబ్బాక మండల పరిధిలోని ఆకారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోజనశాల నిర్మాణానికి ఎమ్మెల్యే రఘునంధన్ రావు శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో భోజనశాలను నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలన్నారు. విద్యార్థులతో కలసి విద్యా, భోజన వసతులపై ముచ్చటించారు.

### బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

దుబ్బాక మండల పరిధిలోని రఘోత్తంపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన వడ్ల రాజు శనివారం మృతి చెందగా, రామక్కపేట గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ మర్పడగ చిన్న నర్సింహ్మా రెడ్డి శుక్రవారం మృతి చెందగా, దుబ్బాక పట్టణంలో రేపాక రాంరెడ్డి భార్య ఇటీవలే మరణించడంతో ఇట్టి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రఘునంధన్ రావు శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట రఘోత్తంపల్లి గ్రామ సర్పంచ్ రెడ్డి దేవ్ రెడ్డి, మండల పార్టీ అధ క్షుడు అరిగె కృష్ణ ముదిరాజ్, బిజెపి నాయకులు అంబాటి బాలేష్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

### ఫ్లూ,కొవిడ్ కో-ఇన్ఫెక్షన్‌తో అప్రమత్తం

ముక్కులు ఎగబీల్చడం,ఊపిరి ఆడకపోవడం జ్వరం,దగ్గు వంటి హెచ్చరిక సంకేతాలు. ఇవి ఫ్లూ లేదా కోవిడ్-19 వేరియంటా? మహ మ్మారి అనంతర దశలో దేశంలో ఫ్లూ కోవిడ్-19 కేసులు సక్రమణ ప్రమాదానికి వ్యతిరేకంగా నివారణ చర్యలు తీసుకోవాల్సిన సమ యం అసన్నమైంది. కోవిడ్ సురక్షిత ప్రవర్తనల దృష్ట్యా లాక్‌డౌలు, మాస్కువే సుకోవడం, భౌతికదూరం పాటించడం వల్ల కొంత ఉపయో గం ఉన్నప్పటికీ ఇది జానాభాలో తక్కువ స్థాయి రోగనిరో ధక శక్తిని కలిగించింది. దీంతో ఇది ఈ సంవత్సరం ఇన్ఫ్యూయెంకా ఇన్ఫెక్షన్లు పెరగవచ్చు. అందువల్ల 6 నెలలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ప్రతి ఒక్కరికీ వార్షిక ఫ్లూ టీకాలు వేయాలని నిపుణులు సిఫార్సు చేస్తు న్నారు. ఫ్లూ వ్యాక్సినేషన్ క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీ జ్ (సీఓపీడీ) తీవ్రతను నిరోధిస్తుంది. సీఓపీడీ తీవ్రతతో సబంధం లేకుండా ఇన్ఫ్యూయెంజ్-సంబంధిత ఆక్యూట్ రెస్పిరేటరీ ఇన్ఫెక్షన్ల నివారణలో అత్యంత ప్రభావం చూపు తుందని డాక్టర్ సురేంద్రనాథ్ (సీనియర్ కన్సల్టెంట్, పిడీయాట్రిషియన్, విజయ్ మేరీ హాస్పిటల్ హైదరాబాద్ అన్నారు.

# జయశంకర్ సేవలు మరులేము



సిద్దిపేటలో స్వర్ణకారుల సంఘం అధ్వర్యంలో నివాళులర్పిస్తున్న దృశ్యం



టిఎన్జీవోస్ అధ్వర్యంలో నివాళులర్పిస్తున ్న దృశ్యం



కొమురవెల్లిలో నివాళులర్పిస్తున్న దృశం

**సిద్దిపేట అర్బన్/కోహేడ/తొగుట,/చిన్నకోడూరు/కొమురవెల్లి అగస్టు 6,ప్రభాతవార్త :** తెలంగాణ సిద్దాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను శనివారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాల యాలతో పాటు టిఆర్ఎస్ శ్రేణులు, వివిధ కుల సంఘాలు, ఉపాధ్యాయ సంఘాల అధ్వర్యంలో అయన చిత్ర పటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి తెలంగాణ సాధన కోసం అయన చేసిన కృషిని కొనియాడారు.

### కొమురవెల్లిలో..

తెలంగాణ సిద్దా ంతకర్త అచార్య జయశంకర్ జయంతి వేడుకలను మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.తెలంగాణ సాధన కోసం ఆయన చేసిన కృషి మరవలేనిదన్నారు. కార్యక్రమంలో ఎంపిపి తలారి కీర్తనకిషన్, జడ్పీటిసి సిలువేరు సిద్దప్ప, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సాయిమల్లు, ఎంపిఓ మంజుల, సూపరింటెండెంట్ రాంప్రసాద్, తలారి కిషన్, సార్ల కిష్టయ్య, కనకరాజు, లాల్బాగన్, రమేష్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

### కోహేడలో..

స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మండల పరిధిలోని కూరెళ్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గాజుల రమేష్ పాల్గొని జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు గాజుల రవీందర్, మార్గం తిరుపతి, రేణుక, కొమురయ్య, ఈగ మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నాయకులు రవీందర్, అంజిబాబు, పొన్నాల లింగయ్య, బండెల మల్లేశ్ పాల్గొన్నారు.

### తొగుటలో..

అచార్య జయశంకర్ సార్ సేవలు మరవలేనివని.. తెలంగాణ సాధన కోసం ఆయన చేసి కృషి ఎంతో గొప్పదని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం తొగుట ప్రాథమిక అరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సాగరిక, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాల్లారెడ్డి, సర్పంచ్ బొడ్డు నర్సింలు, ఎంపిటిసి సుతారి లలిత రమేష్, సొసైటీ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, నాయకులు చంద్రారెడ్డి, వెంకటేశం, శ్రీశైలం, నర్సింలు, సంతోష్, మహేష్, రమేష్, స్వామిగౌడ్, అరుణ్‌కుమార్, రాంబాబు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### స్వర్ణకర సంఘం అధ్వర్యంలో..

సిద్దిపేట స్వర్ణకర సంఘం అధ్వర్యంలో అచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని లాల్ కామన్, ముస్తాబాద్ చౌరస్తా వద్ద మున్సిపల్ కౌన్సిలర్, స్వర్ణకార సంఘం అధ్యక్షులు ధర్మవరం బ్రహ్మం జయశంకర్ విగ్రహానికి, చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బ్రహ్మం, నరసింహచారి, నాగరాజు, పవన్, దుబ్బాక శీను, బద్నాకల్ శీను, లక్ష్మణ్, నెమలి చారి, నరేందర్, వినయ్, ఈశ్వర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో..

కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తాలో గల అయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మల యాదగిరి, మైనార్టీ నాయకులు ఎం.డి.కలిమొద్దీన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, అంజిరెడ్డి, సలీం, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

### కుమ్మరి సంఘం అధ్వర్యంలో..

జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్షులు దరిపల్లి శ్రీను అధ్వర్యంలో జాతిపిత ప్రొఫెసర్ స్వర్గీయ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్తాబాద్ చౌరస్తాలోని అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యువజన అధ్యక్షులు రాంచంద్రం, భూమయ్య, రాజు, రమేష్, కుమ్మర్ల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో అచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముస్తాబాద్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కొమాండ్ల విక్రమ్‌రెడ్డి, నాయకులు నరసింహులు,సురేందర్‌రెడ్డి, అశ్వక్ అహ్మద్, అజీమ్, కృష్ణమూర్తి,నాగేష్, శశిధర్, సత్యనారాయణ, బాలరాజు, పవన్‌కుమార్, అంజనేయులు, మల్లేశం, శ్రీనివాస్,రాజు తదితరులు పాల్గొన్నారు.

### టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో..

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ అధ్వర్యంలో స్వర్గీయ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముస్తాబాద్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు జి. తిరుపతిరెడ్డి, నాయకులు పొన్నమల రాములు, సిహెచ్. విజయేందర్‌రెడ్డి, అర్.పద్మయ్య, తిరుపతి, నర్సింహ్మ రెడ్డి, గోపాల్‌రెడ్డి, స్వామిరెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

### చిన్నకోడూరులో..

స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను చిన్నకోడూరు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి కూర మాణిక్యరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన చి త్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, నెమలి సుభాష్, కామిని శ్రీనివాస్, ఉమేష్ చంద్ర, బాలయ్య, మహిపాల్, గోవిందగిరి స్వామి, మొ సర్ల జయవర్దన్‌రెడ్డి, లచ్చయ్య, తాళ్లపల్లి ఎల్లయ్య, లిం గం తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఆర్డీవో



జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం



జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**హుస్నాబాద్,ఆగస్టు 6,ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో శనివారం రోజున ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఆర్డీవో జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

### మున్సిపల్ కార్యాలయంలో...

హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం రోజున మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,కౌన్సిలర్లు కొంకటి నళినిరవి,బోజు రమాదేవిరవిందర్,వాల సుప్రజ నవీన్‌రావు,శ్రీలత, గోవింద రవి,బొజ్జ హరీష్,భాగ్యరెడ్డి,బొల్లి కల్పన శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి,అయూబ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### దుబ్బాకలో..

**దుబ్బాక, ఆగస్టు 6, ప్రభాతవార్త :** దుబ్బాక పట్టణంలో మయబ్రహ్మ వడ్రంగి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సిద్దాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇకనైన విశ్వకర్మ జాతి ఎదుగుదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, విశ్వకర్మ కులాలకు ప్రభుత్వం సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుంకోజి వెంకట రాజం, బెజ్జంకి నాగభూషణం, పుల్లూరి రాజు, సుంకోజి ప్రవీణ్ కుమార్, సప్తగిరి, యాదగిరి, రాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

### మర్కుక్‌లో..

**మర్కుక్, ఆగస్టు 6 (ప్రభాతవార్త):** ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఓంకార్ రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన నిరంతర కృషిని, ఆయన దృఢ సంకల్పాన్ని విద్యార్థులకు వివరించారు. ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పలు విషయాలను సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, చిన్నికృష్ణ, మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న దేవి రవీందర్

## మండల కల నెరవేరినందుకు సంతోషంగా ఉంది

**ఎంపిటీసీల రాష్ట్రష నాయకుడు దేవి రవీందర్**

**కొండపాక, ఆగస్టు 6, ప్రభాతవార్త**

కుకునూరుపల్లి మండల కేంద్రం కల నెరవేర్చినందుకు ఇక్కడి ప్రజలందరం సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుకు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డికి రుణపడి ఉంటామని రైతు బందు సమితి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ఎంపిటీసీల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. శనివారం లకుడారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిబిఎఫ్ రాష్ట్ర నాయకుడు ఎగొండస్వామి, రాజు, అనిల్‌తో కలిసి ఆయన మాట్లాడారు. నూతన మండలంలో కార్యాలయాలను తాత్కాలికంగా ఏర్పాటు చేయడం కోసం అధికారులు కుకునూరుపల్లిలో భవనాలను పరిశీలించారని తెలిపారు. కుకునూరుపల్లి గ్రామం చుట్టు ప్రక్కల 30 గ్రామాలకు ప్రధాన కూడలిగా ఉందని అట్టి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఇక్కడి ప్రజలు ఎన్నో యేండ్ల నుండి గత ప్రభుత్వాల దృష్టికి తీసుకుపోయిన పలితం లేకుండా పోయిందన్నారు. గత యేడాది దుద్దెడ శివారులో నిర్మించిన నూతన కలెక్టర్ కార్యాలయాల భవన ప్రారంభనికి వచ్చిన సీఎం కేసీఆర్‌కు తాను కుకునూరుపల్లి మండల అవశ్యకత గురించి వివరించి మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరడంతో స్పందించిన సీఎం కేసీఆర్ మంత్రి హరీష్‌రావు, అప్పటి జిల్లా కలెక్టర్‌ను అందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారని యేడాదిలో మండలంగా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని సీఎం కేసీఆర్ చెప్పిన విధంగానే యేడాదిలోనే మండలం ఏర్పాటు చేయించినందుకు సీఎం కీసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.16 గ్రామాలను కలుపుతూ కుకునూరుపల్లి మండల కళ సాకారం చేసినందుకు తామనంత సీఎం కేసీఆర్‌కు, టీఆర్ఎస్‌కు మద్దతుగా నిలుస్తామని తెలిపారు.

## బిడ్డ ఆరోగ్యానికి తల్లి పాలు శ్రేష్టమైనవి

**బెజ్జంకి/కోహేడ,ఆగస్టు 6, ప్రభాతవార్త :** బిడ్డకు తల్లి పాలే శ్రేష్టమైనవని సర్పంచ్ రావుల మొండయ్య అన్నారు. శనివారం మండలంలోని చీలాపూర్‌లో అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లి పాలను పట్టించడంతో అరోగ్యంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సతీష్, ఎఎన్ఎం సరోజన, అంగన్‌వాడీ టీచర్స్ సుజాత, భాగ్యలక్ష్మీ, అశా కార్యకర్తలు పుష్ప, లత తదితరులు పాల్గొన్నారు.

### కోహేడలో..

కోహేడ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రసన, తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి శ్యామల, ఎంపిటిసి స్వరూపలు పాల్గొని మాట్లాడారు. పిల్లలకు తల్లిపాలే శ్రేయస్కరం అన్నారు. ప్రతి తల్లి డబ్బా పాలు పట్టించుకుండా తల్లిపాలే అందించాలన్నారు. కార్యక్రమంలో మధుసూదన్‌రావు, వార్డు సభ్యులు అశ్వినిసంపత్, రాజవ్వ, హెల్త్ సూపర్‌వైజర్ సుభద్ర, పోషణ అభియాన్ కిరణ్, ఎఎన్ఎం గోవిందు మంజుల, అంగన్‌వాడీ టీచర్స్ గోరిట్యాల విజయ, బొమ్మగాని తిరుమల, క్రిష్ణకుమారి, రాగుల రాజేశ్వరి, అశా కార్యకర్తలు అశ్విని, కవిత, పుష్ప, గర్ భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

### కొండపాకలో..

**కొండపాక, ఆగస్టు 6,ప్రభాతవార్త** మండల కేంద్రమైన కొండపాక రైతు వేదికలో శనివారం సర్పంచ్ చిట్టి మాధురి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు, సామూహిక శ్రీమంతాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో డిపిఒ దేవకిదేవి, డిఎల్‌పిఒ వేదవతి, సిడిపిఒ శారధ, ఐసిడిఎస్ పిఒ పుష్పలత, ఎంపిడిఒ రాంరెడ్డి, ఎంపిటీసీలు, అశా వర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు



దివంగాత ఎమ్మెల్యే రామలింగా రెడ్డి విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

## ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి ద్వితీయ వర్ధంతి

**దుబ్బాక, అగస్ట్ 6, ప్రభాత వార్త:**

దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగా రెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా స్వగ్రామమైన చిట్టాపూర్ గ్రామంలో రామలింగా రెడ్డి విగ్రహానికి ఆయన సతీమణి సోలిపేట సుజాత, కుమారుడు సోలిపేట సతీష్ రెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలత, మున్సిపల్ ఛైర్ పర్సన్ గన్నె వనిత, పిఏసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం, ప్రజా ప్రతినిధిలు కార్యకర్తలు కలసి పూలమాల వేసి శనివారం నివాళ్ళు అర్పించారు. అలాగే నియోజకవర్గంలో పట్టణాల్లో, గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు సోలీపేట రామలింగా రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా సోలిపేట సుజాత మాట్లాడుతూ రామలింగా రెడ్డి తన చిన్నతనం నుండే పేద ప్రజల కోసం పని చేసేవాడన్నారు. తన జీవితం ప్రజా సేవకే అంకితం చేశారన్నారు. తెలంగాణ సాధన కోసం సిఎం కేసిఆర్‌తో కలసి ఉద్యమాలు చేశారన్నారు. సిఎం కేసిఆర్ కళలు కన్నా బంగారు తెలంగాణ లో భాగంగా రామలింగా రెడ్డి తను దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికై అనేక సంక్షేమ పథకాలతో పాటుగా అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. దుబ్బాక పట్టణంలో వంద పడకల ఆస్పత్రి, రెండు పడకల ఇండ్ల ఇతర అభివృద్ధి పనులు రామలింగా రెడ్డి కృషి వలనే జరిగాయని తెలిపారు. టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రామలింగా రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకుపోవాల్సింది కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోతనక రాజయ్య, నియోజకవర్గ స్థాయిలోని ఎంపిపిలు, జడ్పిటిసిలు, గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**నర్సాపూర్,ఆగస్టు 6, ప్రభాతవార్త:** నర్సాపూర్ మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన శ్రీ జలహనుమాన్ ఆలయంలో శ్రావణమాసం పురస్కరించుకొని శ్రీజలాంజనేయస్వామికిశ్రావణమాస ప్రత్యేక పూజలు మరియు సామూహిక సత్యనారాయణ వ్రతాలు,అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాలు ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి అధ్వర్యంలో శ్రీ జలహనుమాన్ ఆలయంలోశ్రావణమాస ప్రత్యేక పూజలు,సామూహిక సత్యనారాయణ వ్రతాలు, అన్నదానం వంటి కార్యక్రమాలను భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక ఆలయ పూజారులు రాధాకృష్ణశర్మ తో పాటు రాజు, శివ పంతులల అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన ఈ పూజా కార్యక్రమాలను చేయడం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ వడ్లసుధాకర్‌చారి తో పాటు అధిక సంఖ్యలోభక్తులు తదితరులు పాల్గొన్నారు.



వ్రతాలను నిర్వహిస్తున్న భక్తులు తదితరులు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న జడ్పిటిసి భూక్య మంగ

## ఎమ్మెల్యే కోలుకోవాలని ప్రత్యేక పూజలు

**హుస్నాబాద్,ఆగస్టు06,ప్రభాతవార్త** హుస్నాబాద్ మండలంలోని బంజేరుపల్లి గ్రామంలో రాముల వారి ఆలయంలో శనివారం రోజున కరోనా బారిన పడిన హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ త్వరగా కోలుకోవాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుమలరెడ్డి బాలస్వామి,టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గంగారపు చేతన్,పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఐలయ్య,సంజీవ్,స్వామి,లింగయ్య,పవన్‌తో పాల్గొన్నారు.

### అక్కన్నపేటలో...

కరోనా బారిన పడిన హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ త్వరగా కోలుకోవాలని అక్కన్నపేట మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో గల సంజీవయ్య గుట్టపై గల ఆంజనేయ స్వామి దేవాలయంలో అక్కన్నపేట జడ్పిటిసి భూక్య మంగశ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిపి మాలోతు లక్ష్మిభీలునాయక్‌తో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్ కరోనా బారిన పడడం బాధాకరమని ఆయన అతి త్వరలో కోలుకుని నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందేంకు కృషి చేయాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.

## టిఆర్ఎస్ పార్టీ నిరంకుశ పాలనను బొందపెట్టాలి

**బిజెపి పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ సింగాయిపల్లి గోపి**

**నర్సాపూర్,ఆగస్టు 6, ప్రభాతవార్త:** ప్రజా వ్యతిరేక విదానాలను అవలబిస్తున్న టిఆర్ఎస్ పార్టీ నిరంకుశ పాలనను బోందపెట్టాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నర్సాపూర్ నియోజక వర్గ ఇంచార్జీ సింగాయిపల్లి గోపి అన్నారు, శనివారం నాడు నర్సాపూర్‌లోని బిజెపి పార్టీ కార్యాలయంలోవిలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో పాల్గొన్న బిజెపి నర్సాపూర్ నియోజక వర్గ ఇంచార్జీ సింగాయిపల్లి గోపి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయ్యిందన్నారు. ఈమేరకు దేశ ప్రధాని నరేంద్రమోడి ఈ 75 వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలను ఈ నెల 13 నుండి 17 వరకు జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారని తెలిపారు. ఆయన పిలుపు మేరకు స్వాతంత్ర్య సంబరాల సందర్భంగా ప్రతిఇంటింటి పైన జాతీయ పతాకాల్ని ఆవిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నర్సాపూర్ నియోజక వర్గ ఇంచార్జీ సింగాయిపల్లి గోపితో పాటు గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బిజెపి నాయకులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సంగసాని సురేశ్, బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పాపగారి చిన్న రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న బిజెపి నాయకులు తదితరులు



విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న అధికారులు

## అల్గోల్ మైనార్టీ గురుకుల పాఠశాల తనిఖీ

**-సహపంక్తి భోజనం చేసిన తహసీల్దార్, ఎంపిడిఓ**

**జహీరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** మండలంలోని అల్గోల్ గ్రామంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను శనివారం అధికారులు తనిఖీ చేశారు. పాఠశాలకు తహసీల్దార్ పి నాగేశ్వర్‌రావు, ఎంపిడిఓ సుమతిలు చేరుకుని పాఠశాలను కలియ తిరిగి విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో పలు విషయాలపై ఆరా తీశారు. విద్యార్థులకు అందిస్తున్న సేవలపై ప్రత్యేకంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులతో కలిసి సహపంక్తిగా కూర్చుని మధ్యాహ్నం భోజనం చేశారు. అంతకు ముందు పాఠశాలలో తెలంగాణ ఉద్యమ నిర్మాత ప్రొఫెసర్ జయశంకర్‌సార జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకుని ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె రాములు, ఎస్కె జమీల్, ఎంపిఓ మహేష్, పంచాయతీ కార్యదర్శి వసంత తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పథకాలతో ప్రజలకు ముప్పు

**ఎస్ఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ గల్లా**

**హత్నూర, ఆగష్టు 6, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉచిత పథకాలతో పేద ప్రజలకు చాలా ముప్పుందని, ఓ ప్రకటనలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ గల్లా పేర్కొన్నారు. ప్రస్తుత రాజకీయ పార్టీలు తమ స్వంత ఉపయోగాల కోసం పేద ప్రజలను ఉచిత పథకాల పేరుతో మాబ్యాపెడుతున్నారని దాని కారణంగా ప్రజలు దారిమల్లి ఉచితాలకు అలవాటుపడే అవకాశం ఉందన్నారు. దీని కారణంగా పేద ప్రజల కష్టపడే తత్వం కోల్పోయి తమకు కావాల్సింది దక్కించుకోవడానికి ఒకరిమీద ఆధారపడాల్సి వస్తుందని అన్నారు. ఇకనైనా ఉచితంగా పథకాలు ఇస్తాఅన్నవారిని నమ్మొద్దని ప్రజలకు ఆయన సూచించారు. ఉచితంతో దేశానికి ముప్పు పొంచివుందని ఆయన తెలిపారు. లేకుంటే మనదేశం మరో శ్రీలంక అవుతుందని ఆయన అన్నారు.

## వికలాంగుల వేదిక జిల్లా అధ్యక్షులుగా నర్సింలు

**జహీరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని మండల కేంద్రమైన ఝరాసంగం గ్రామానికి చెందిన రాయికోటి నర్సింలును తెలంగాణ వికాలాంగుల వేదిక జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ వేదిక వ్యవస్థాపకులు మేకల సమయ్య ఈ మేయిల్ ద్వార నియామక పత్రాన్ని పంపినట్లు నర్సింలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులుగా బాధ్యలు అప్పగించినందుకు బాధ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లాలోని వికలాంగులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామి చేశారు. తన నియామకానికి సహకరించిన వేదిక రాష్ట్ర అధ్యక్షులు సుతారి రమేష్, అధ్యక్షురాలు బొట్ల సుమతిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**నమోదవుతున్న పంట వివరాలు**

**నాగల్‌గిద్ద, ఆగస్టు 6, ప్రభాతవార్త:** రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను వ్యవసాయ అధికారులు నమోదు చేసుకుంటున్నారు. మండలంలోని ముక్తాపూర్, షాపూర్ గ్రామాల్లో ఏఇఓలు మహిపాల్, నగేష్‌లు రైతుల పంట పొలాల వద్దకు వెళ్లి సాగవుతున్న పంటలను పరిశీలించి నమోదు చేసుకుంటున్నారు. రైతులు తాము సాగు చేస్తున్న పంటలను నమోదు చేసుకుంటే భవిష్యత్తులో కలిగే ప్రయోజనాలపై ఏఇఓలు రైతులకు వివరిస్తున్నారు.

## మండలంలో కొనసాగుతున్న పాదయాత్ర

**-ఢిల్లీ వసంత్‌కు గ్రామాల్లో ఘన స్వాగతం**



గ్రామస్థులతో మాట్లాడుతున్న ఢిల్లీ వసంత్

**జహీరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** జయహో జహీరాబాద్ నినాదంతో సామాజిక ఉద్యమకారుడు ఢిల్లీ వసంత్ నిర్వహిస్తున్న పాదయాత్ర నియోజకవర్గంలోని కోహీర్ మండలంలో కొనసాగుతోంది. పాదయాత్రకు ఆయా గ్రామాల్లో ప్రజలు ఘనంగా స్వాగతం పలుకుతున్నారు. శనివారం మండలంలోని బిలాల్‌పూర్, మనియార్‌పల్లి, గొడిగార్‌పల్ల, బడంపేట తదితర గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించగా ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను లిఖిత పూర్వకంగా ఢిల్లీ వసంత్‌కు అందచేశారు. బడంపేట గ్రామంలో ప్రొఫెసర్ జయ శంకర్‌సార్ కు ఘన నివాళులు అర్పించారు. బిలాల్‌పూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పాదయాత్రలో ఎల్ జనార్ధన్, గోవింద్‌రెడ్డి, సాయిరెడ్డి, ధర్మజీ, కృష్ణంరాజు, జనార్ధన్, పోచయ్య, విఠల్, నాగేందర్, మధుకర్, గాళెప్ప, అశోక్‌పాటిల్, వినోద్‌నాయక్, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**అమీన్‌పూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కిష్టారెడ్డిపేట గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త తమ్మయ్య కుటుంబాన్ని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి పరామర్శించారు. శనివారం సాయంత్రం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా, టిఆర్ఎస్ పార్టీ పరంగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ జడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ కృష్ణ, సీనియర్ నాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలు అందజేత

**సదాశివపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:** సదాశివపేట పట్టణంలోని ఒక తల్లి లేని నిరుపేద ఆడపడుచు వివాహానికి పుస్తె, మెట్టేలు, చీర అంది జేసినట్లు మన సమాజం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జంగం మహేష్‌స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం నివసిస్తున్నటువంటి సమాజానికి ఉడతా భక్తిగా ఏదైనా సేవా చేయాలి అనే దృఢ సంకల్పంతో మన సమాజం ఫౌండేషన్ ఒక వాట్సాప్ గ్రూప్‌గా ఏర్పాటు చేసి తరువాత రిజిస్ట్రేషన్ చేసి పలు రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులకు పుస్తకాలు, పరీక్ష ప్యాడ్లు, వృద్దులకు దుప్పట్లు, తల్లిదండ్రులు లేని నిరుపేద ఆడపడుచుల వివాహాలకు పుస్తే, మెట్టెలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మన సమాజం ఫౌండేషన్ సలహాదారులు కరుణాకర్, విజయ్‌స్వామి, లింగంస్వామి, మల్లేశం పాల్గొన్నారు.



ఆడపడుచు వివాహానికి పుస్తె, మెట్టేలు, చీర అందజేస్తున్న దృశ్యం

# జయశంకర్ సార్‌కు ఘన నివాళులు



మండల పరిషత్‌లో జయశంకర్‌కు నివాళులు అర్పిస్తున్న ఎంపిడిఓ దృశ్యం



చౌటకూరులో జయశంకర్ సార్‌కు నివాళులు అర్పిస్తున్న విఆర్ఏల దృశ్యం



జయశంకర్‌సార్‌కు నివాళులు అర్పిస్తున్న తహసీల్దార్ కృష్ణయ్య దృశ్యం

**పటాన్‌చెరు, ఆగష్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ జాతిపితి, ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా శనివారం నాడు పటాన్‌చెరు పట్టణంలోని సార్ కాంస్య విగ్రహానికి స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన మహోన్నత నాయకుడు జయశంకర్ సార్ అని ఈ సందర్భంగా సార్‌ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, అమీన్‌పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, టీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పుల్కల్‌లో..**

**పుల్కల్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జయశంకర్‌సార్ చిత్ర పటానికి ఎంపిడిఓ మధులత పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జయశంకర్‌సార్ చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిఓ శ్రీకాంత్, ఏపిఓ సంతోష్, కార్యాలయ సిబ్బంది మహేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, మల్లికార్జున్, ప్రతాప్ ప్రసాద్, సతీష్ పాల్గొన్నారు.

**చౌటకూరులో..**

**చౌటకూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రమైన చౌటకూరు తహసీల్దార్ కార్యాలయం ముందు విఆర్ఏలు ఘన నివాళులు అర్పించారు. తహసీల్దార్ కార్యాలయం ముందు విఆర్ఏలు నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న విషయం పాఠకులకు విధితమే. సమ్మె శిబిరంలో జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలు మాలలు వేసి నివాళులు అర్పించారు.

**తహసీల్దార్ కార్యాలయంలో...**

మండల కేంద్రమైన చౌటకూరులోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం జయశంకర్‌సార్ జయంతి వేడుకలను జరుపుకున్నారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయ శంకర్‌సార్ చిత్రపటానికి తహసీల్దార్ కృష్ణయ్య పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. జయశంకర్‌సార్ చేసిన సేవలను కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్ఐ యాదగిరి, మాధవి, విఆర్‌ఏలు పాల్గొన్నారు.

**నాగల్‌గిద్దలో..**

**నాగల్‌గిద్ద, ఆగస్టు 6, ప్రభాతవార్త:** మండలంలోని మొర్గి గ్రామంలోని మాడల్ పాఠశాలలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జయశంకర్ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**సిర్గాపూర్‌లో..**

**సిర్గాపూర్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** మండ కేంద్రమైన



జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపీపీ గౌడిగామ శైలజశివశంకర్

సిర్గాపూర్‌లో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకంర్ 88వ జయంతి వేడుకలను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జడ్పీటీసీ రాఘవరెడ్డిలు ప్రొపేసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండలంలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**సదాశివపేటలో..**

**సదాశివపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:** విఆర్ఏల సంఘం అధ్వర్యంలో శనివారం సమ్మె సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయి, నిధులు వస్తాయి, మన పాలన మనమే చేసుకోవచ్చు అని తెలంగాణ ఉద్యమాన్ని నిర్మించిన వ్యక్తి జయశంకర్ ఆయన ఆశయాలను, కన్న కలలను నేటి ప్రభుత్వం అడియాశలు చేస్తూ ఉద్యోగాలను ఇబ్బందులకు గురి చేస్తూ బెదిరింపులకు పాల్పడటం సరైంది కాదన్నారు. వెంటనే తెలంగాణ ప్రభుత్వం విఆర్ఏ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి మా యొక్క సమస్యలను పరిష్కరించాలని అన్నారు. లేకుంటే తెలంగాణ ఉద్యమ లక్ష్యాలను, ఆశయాలను సమాధి చేసే వ్యక్తిగా కేసిఆర్ చరిత్రలో మిగిలిపోతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవికాంత్, శివరాజ్‌గౌడ్, శ్రీనివాస్, వీరేశం, నిరోష, యశోద, అంజయ్య, ప్రభావతి, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

**రాయికోడ్‌లో..**

**రాయికోడ్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెజర్ జయశంకర్‌సార్ జయంతిని మండల కేంద్రమైన రాయికోడ్‌లో విఆర్‌ఏలు ఘనంగా జరుపుకున్నారు. గత 13 రోజులుగా తాము చేస్తున్న నివరధిక సమ్మె శిబిరంలో జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో విఆర్ ఏల సంఘం మండల అధ్యక్షులు జిపి రత్నం, ఉపాధ్యాక్షులు శివకుమార్, కార్యదర్శి శ్రీశైలం, సలహాదారు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**తహసీల్దార్ కార్యాలయంలో..**

**రాయికోడ్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపిన ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతిని శనివారం మండల కేంద్రమైన రాయికోడ్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు ఘనంగా జరుపుకున్నారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయశంకర్ సార్ చిత్రపటానికి తహసీల్దార్ రాజయ్య పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గిర్దవార్ రాంచందర్, ప్రాథమిక పాంశాల ప్రధానోపాధ్యాయులు విఠల్, భద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

**మునిపల్లిలో..**

**మునిపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా మునిపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పూలమాల వేసి నివాళులర్పించిన ఎంపీపీ గౌడిగామ శైలజశివశంకర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం వారు అహర్నిశలు కృషి చేశారని వారు చేసిన సేవలు మరువలేనివని తెలంగాణ ప్రజలకు చైతన్య పరుస్తూ ఉద్యమనాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ కు సలహాలు సూచనలిస్తూ రాష్ట్ర ఏర్పాటుకు వారుచేసిన సేవ వెలకట్ట లేనిదన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూపరింటెండ్ రాజలింగం సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వరావు, జూనియ్ అసిస్టెంట్ శ్రీనివాస్, మండల యూత్ ప్రెసిడెంట్ ఆనంద్ తెరసా నాయకులు నాగేష్ తెరాసా గ్రామశాఖ అధ్యక్షులు నర్సింలు, ఖదీర్ ఉపసర్పంచ్‌లు విజయ్, రాజు, కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.

**కంగ్టిలో...**

**కంగ్టి, ఆగస్టు 6, ప్రభాతవార్త:** కంగ్టి మండల పరిధిలోని భీంరా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా స్థానిక సర్పంచ్ గోదావరిబస్వరాజ్ చేతులమీదుగా సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించారన్నారు. గతంలో చేసిన తెలంగాణ ఉద్యమంలో మూలపురుషుడిగా ఉండి తెలంగాణ రాష్ట్రం సాధించేవరకు పోరాడిన ధీరుడని, తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటిన మహజ్ఞాని



జయశంకర్ సార్ జయంతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

అని, ఆరు దశబ్దాల తెలంగాణ ఉద్యమ నేత అని, జయశంకర్ సార్ బాటలో ప్రతి ఒక్కరు నడవాలని ఈ సందర్భంగా ఆయనను కొనియాడారు. అదే విధంగా కంగ్టి మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్ వైద్యుడు నారాయణ ఆధ్వర్యంలో సిస్టర్లు విజయలక్ష్మి, రేఖ, కవిత, గోవింద్‌లు జయశంకర్ సార్ జయంతిని ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు.

**కందిలో..**

**కంది, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ప్రొఫోసర్ జయశంకర్ సార్‌కు జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం ఘన నివాళులు అర్పించారు. పంచాయితీ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జయశంకర్ చిత్ర పాటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ విమల వీరేశం మాట్లాడుతూ జయశంకర్‌సార్ రాష్ట్ర సాధనకు చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు వీరేశం, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



మొర్గి మోడల్ స్కూల్‌లో జయశంకర్‌సార్ జయంతిని జరుపుకుంటున్న దృశ్యం



సిర్గాపూర్‌లో ఎంపీపీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వేడుకలు



జయశంకర్ చిత్రపటానికి పూలమాలేస్తున్న విఆర్ఏ నాయకులు



జయశంకర్‌కు నివాళులు అర్పిస్తున్న తహసీల్దార్ రాజయ్య దృశ్యం



మండల, గ్రామస్థాయి అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి

## రాజమార్గం ద్వారా కేసులు సత్వర పరిష్కారం చేసుకోవాలి

**జహీరాబాద్ సీనియర్ సివిల్ జడ్జి దుర్గాప్రసాద్**

**ఝరాసంగం, ఆగస్టు 6, ప్రభాతవార్త:**

మండల లీగల్ సర్వీసెస్ కమిటి జహీరాబాద్ వారి అధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన కోర్టు కాంప్లెక్స్‌లో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ మార్గంలో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చూడాలని జహీరాబాద్ సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటి చైర్మన్ దుర్గాప్రసాద్ అన్నారు. ఝరాసంగం, రాయికోడ్ మండలాల్లో మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులకు, అంగన్‌వాడి టీచర్లకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ వల్ల కలిగే ప్రయోజనాలు బాధితులకు, కక్షిదారులకు తెలియజెప్పి రాజమార్గం ద్వారా కేసులు సత్వర పరిష్కారం చేసుకొని విలువైన సమయాన్ని, డబ్బుల్ని ఆదా చేసుకునేలా చూడాలని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం నాలుగు ఫ్రీ లిటిగేషన్ కమిటీలను ఏర్పాటు చేశామని ఒక కమిటి సీనియర్ కోర్టుకు కేటాయించగా, మూడు కమిటీలను జూనియర్ కోర్టుకు కేటాయించినట్లు తెలిపారు. సీనియర్ కోర్టుకు సంబంధించిన కమిటిలో కమిటి సభ్యులుగా న్యాయవా దులు దత్తాత్రేయరెడ్డి, పాండురంగారెడ్డిలు ఉన్నారన్నారు. జూనియర్ కోర్టుకు సంబంధించిన మొదటి కమిటిలో న్యాయవాదులు గోపాల్, సందీప్‌కుమార్, సోమశేఖర్, రెండవ కమిటిలో న్యాయవాదులు సయ్యద్ అహ్మద్, సంతోష్‌సాగర్, మహదేవ్, మూడవ కమిటిలో న్యాయవాదులు శ్రీనివాస్‌ఖన్నా, శంకర్, మాణెన్నలు ఉన్నట్లు తెలిపారు. మీ ప్రాంతానికి చెందిన వారైనా తెలిసిన వారైనా అపరిష్కృతంగా ఉన్న కేసుతో సతమతమౌతుంటే వారిని స్థానిక మండల లీగల్ సర్వీసెస్ కమిటిని లేదా పై కమిటి సభ్యుల్లో ఒకరినైనా సంప్రదించమని తెలిపారు. కేసు సత్వర సరిష్కారం చేయడానికి వీలు పడుతుందని అన్నారు. అనంతరం ఝరాసంగం కేంద్రీయ విద్యాలయంలో లీగల్ అవర్నెస్ క్యాంపును నిర్వహించి విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోటారు వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, విద్యార్థుల ప్రాథమిక హక్కులు, ఉచిత న్యాయ సేవా సహాయంపై కూలంకుషంగా వివరించారు. ప్రతి విద్యార్థి గురువులను, తల్లిదండ్రులను గౌరవించాలని చక్కగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని, పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొని సమాజానికి ఆదర్శవంతంగా, మార్గదర్శకంగా జీవించాలని సూచించారు. విద్యార్థులు అందరు పరిశుభ్రతను పాటించాలని అన్నారు. అత్యవసర సమయంలో 100గాని, 1098కి ఫోన్ చేసి సహాయం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బార్ సెక్రటరి సంతోష్‌కుమార్‌సాగర్, న్యాయవాదులు మాణెన్న, మహదేవ్, సయ్యద్ శకీల్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురు గంగాధర శివాచార్య మహాస్వామికి పూజలు

**సదాశివపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:** సదాశివపేట మండలం జంగమయ్యగుట్ట తంగేడుపల్లి గ్రామంలోని అఖిల భారత శివతత్వ ప్రకాశక సంఘం శ్రీ గురు గంగాధర కోటి బిల్వ క్షేత్రం పూజ్యశ్రీ గురుదేవులు షటస్థల బ్రహ్మ 108శ్రీశ్రీశ్రీ గురు గంగాధర శివాచార్య మహాస్వామి వారి ఉత్తరాధికారి పూజ్యశ్రీ శివయోగి శివాచార్య స్వాముల వారి సమక్షంలో శనివారం నాగభూషణంపాటిల్ కుటుంబ సభ్యులు అమ్రాది గ్రామస్తులతో 9వ రోజు శ్రావణమాస వ్రతదీక్ష అనుష్టానం, రుద్రాభిషేకం, బిల్వార్చన, ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పూజ కార్యక్రమాలకు 9618071015, 9985901140, 9849134939 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

## వీఆర్ఏలకు సంఘీభావం ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రామయంపేట, ఆగష్టు 6, ప్రభాతవార్త:** రామయంపేట మండలంలోని వీఆర్ఏలు తమ సమస్యల సాధన కోసం నిరవధికంగా చేస్తున్న రిలే నిరాహార దీక్షకు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం నాడు మద్దతు తెలుపి సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బీసీ సెల్ జిలాత్ల అధ్యక్షుడు పల్లె రామచందర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు శ్యామ్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చింత యాదగిరి, కౌన్సిలర్ బొర్ర అనిల్, ఎంపీటీసీ నాగులు, బిసిసెల్ మండల ఉపాధ్యక్షులు రొయ్యల హరి, పట్టణ కార్యదర్శి అల్లాడి వెంకటి, యూత్ కాంగ్రెస్ నాయకులు భాను, శ్రీకాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రగతిలో విద్యార్థుల పాత్ర కీలకం



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

**చిన్నశంకరంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:**

విద్యా వ్యవస్థలోనే గాక, సమాజాభివృద్ధిలో విద్యార్థులది కీలక పాత్ర అని జిల్లా పరిషత్ పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు చంద్రం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యంగ్ ఇండియన్, మలాని ఫోమ్స్ పరిశ్రమ యజమాన్యం ఆధ్వర్యంలో 75 వసంతాల స్వాతంత్ర్యం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థిని, విద్యార్థులు స్వాంత్ర్య సమరయోదుల వేషదారణలో ఆకట్టుకున్నారు. సమాజంలో చిన్నపిల్లలపై లైంగిక దాడులకు పాల్పడితే ఏలా ఎదుర్కోవాలి, రోడ్డు భద్రతా నియమాలు, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు యంగ్ ఇండియా వారి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. మహానీయుల చిత్రపటాలను ప్రదర్శిస్తూ పాఠశాలలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు చదువులో రాణిస్తేనే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని, నేటి సమాజంలో కీలక పాత్ర వారిదే అన్నారు. విద్యార్థులకు స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన మహనుభావుల గురించి చెప్పడం జరగిందని, విద్యార్థులకు ఎన్నో కలలు ఉంటాయని వాటిని సాకారం చేసేలా ముందుకు సాగాలని మలాని ఫోమ్స్ యజమాని సిద్దార్, యంగ్ ఇండియా ప్రాజెక్టు ఆర్గనైజర్ శివాని లోయ అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. యంగ్ ఇండియా ప్రాజెక్టు చైర్మన్ పీయూష్, ఉపాధ్యాయులు రతన్, రాజ్ కుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## 13వ రోజుకు చేరుకున్న విఆర్ఏ సమ్మె

**కంది, ఆగస్టు 6, ప్రభాతవార్త:** విఆర్ఏలు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారంతో 13వ రోజుకు చేరుకుంది. దీక్షా శిబిరంలో ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతిని పురస్కరించుకుని చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి చేసిన హామీలు అమలయ్యేలా చూడాలని జయశంకర్ చిత్ర పటానికి విఆర్ఏలు వినతి పత్రం అందించారు. ముఖ్యమంత్రి చేసిన హామీలను అమలు చేసే వరకు తాము దీక్షలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో విఆర్ఏల సంఘం మండల అధ్యక్షులు యాదగిరి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, బాధ్యులు సమీర్, పెంటయ్య, మల్లేశం, సురేష్, నర్సింలు, లక్ష్మమ్మ, రత్నయ్య, వెంకట్, రాణెమ్మ, జయప్రద, సంతోష, లత తదితరులు పాల్గొన్నారు.

**విఆర్ఏలకు పిఆర్‌టియు నాయకుల మద్దతు**

**పాపన్నపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:** గత 13 రోజులుగా విఆర్ఏలు చేస్తున్న నిరవధిక సమ్మెకు శనివారం పిఆర్‌టియు సంఘం నాయకులు మద్దతు ప్రకటించారు. గతంలో ముఖ్యమంత్రి చేసిన హామీలను వెంటనే అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేషన్ సభ్యులు కొత్తపల్లి కిషన్, అంజనాచారి, మండల అధ్యక్షులు మాధవరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజు, ఉపాధ్యక్షులు సంతోష్, వీరేవం, సిద్దిరాములు, గణేషన, రజాక్, త్యార్ల శ్రీనివాస్, వెంకటేశం తదతరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ అడుగుజాడల్లో యువత ముందుకు సాగాలి

ములుగు, ఆగస్టు 6 (ప్రభాతవార్త):

ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివని రోటరీక్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడు ఏనుగు బాపురెడ్డి పేర్కొన్నారు. శనివారం ములుగులో జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాపురెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డాక జయశంకర్‌సార్ మనతో లేకపోవడం చాలా బాధాకరమని, స్వరాష్ట్రం ఏర్పడితేనే తెలంగాణ యువతకు మేలు జరుగుతుందని భావించి ఉద్యమాన్ని ఉధృతం చేసే దిశగా ఆయన చర్యలు చేపట్టారని, ఆయన ఆశయాలను సాధించే దిశగా తెలంగాణ యువత ముందుకు సాగాలని, ఆయన ఆశయాలను కొనసాగిస్తేనే ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని బాపురెడ్డి యువతను కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు జగదీశ్వర్, ఎంపిటిసి ప్రవీణ్, సాయిరెడ్డి, బాల్‌రాజ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీరాములు, దశరథ పాల్గొన్నారు.

**ఆర్‌విఎం కళాశాలలో తల్లిపాల వారోత్సవాలు**

ములుగు, ఆగస్టు 6 (ప్రభాతవార్త):

బిడ్డకు తల్లి పాలను మించిన అమృతం మరొకటి లేదని ఆర్‌విఎం వైద్య కళాశాల చైర్మన్ డాక్టర్ యాకయ్య పేర్కొన్నారు. ములుగు మండలం లక్ష్మక్కపల్లి ఆర్‌విఎం వైద్య కళాశాలలో శనివారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు తల్లి పాలు ముద్దు అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఆయన నర్సింగ్ విద్యార్థులకు సూచించారు.